# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 తేది. 7.9.2014

యుఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ సాధించిన సానియా మీర్జాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది.

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సూచనల మేరకు అధికారులు ఆమెకు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతించారు. యుఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ గెలిచినందుకు అభినందనలు తెలిపారు. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ హోదాలో యుఎస్ ఓపెన్‌లో పాల్గొని టైటిల్ గెలుచుకుని రావడం పట్ల సానియా మీర్జా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం వల్లనే తాను టైటిల్ సాధించగలిగానని సానియా మీర్జా ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం వల్లనే తాను కఠోర శ్రమ చేసి టైటిల్ వేటకు వెళ్లానన్నారు. టైటిల్‌తో హైదరాబాద్‌లో అడుగుపెట్టడం సంతోషంగా వుందన్నారు. ఈ విజయాన్ని తెలంగాణ ప్రజలకు అంకితమిస్తున్నట్లు సానియా మీర్జా ప్రకటించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం